www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 35 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 28,మంగళవారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 35 | Rangareddy | Editor : Yela Purushotham | 28,Tuesday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

## శంషాబాద్‌లో రెపరెపలాడిన గులాబీ జెండా

**బీఆర్ఎస్ కొత్వాల్ గూడ (119) డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ 26వ వార్షికోత్సవ వేడుకలు**

**శంషాబాద్ ఆర్టీసీ చౌరస్తా తో పాటు పార్టీ జిల్లా కార్యాలయం వద్ద పార్టీ పతాకాలను ఆవిష్కరించిన శ్రీనివాస్**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(నగరనిజం ప్రతినిధి)గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ 26వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. సోమవారం నాడు బీఆర్ఎస్ పార్టీ కొత్వాల్ గూడ డివిజన్ 119 అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గులాబి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ ఆర్టీసీ చౌరస్తా తో పాటు హుడా కాలనీ సమీపంలోని పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయం ఆవరణలో పార్టీ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. గులాబీ దళపతి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సారధ్యంలో గడిచిన 26 ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కొనమొల్ల శ్రీనివాస్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం రాజకీయ పార్టీగా అవతరించిన ఆనాటి టీఆర్ఎస్, ఈనాటి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిందని ఆయన గుర్తు చేశారు. గడిచిన 26 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా తీర్చిదిద్దడానికి కేసీఆర్ చేసిన కృషి ఎనలేనిదని కొనమొల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్, పార్టీ శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్ల ప్రధాన కార్యదర్శిచిన్నగండు రాజేందర్, శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్ల పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహ,కో-ఆర్డినేటర్ దేవరంపల్లి బుచ్చి రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు బైరమోనీ మల్లేష్ ముదిరాజ్, సల్వేంద్రి వెంకట్ రెడ్డి,చిలకమర్రి పరంధాములు, జీ వై పవిత్ర సాగర్, మురళి గౌడ్, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, రాచమల్ల రమేష్,కొమ్మూరి విజయ్ గౌడ్, కొండ దర్శన్ గౌడ్, రమేష్ రాథోడ్, గుంటి చరణ్, బ్రహ్మయ్య, నాగులు, అనంతయ్య, బాబు తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉద్యమ కళాకారుల సమస్యలు పరిష్కరిస్తాం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం



కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 27 నగర నిజం ప్రతినిధి :ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రీతం మాట్లాడుతూ, నిరుద్యోగ కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే వాటికి పరిష్కార మార్గాలను చూపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ టూరిజం మరియు సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు దరువు అంజన్న, ఝఖఝా రాష్ట్ర వ్యవస్థాపకుడు అనుమతి వెంకన్న, ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర అధికారి డాక్టర్ సలాఉద్దీన్ (సలీం), కొండ్రా కుమార్, పి. దాసు, యాదగిరి, రమ, శారద, పుష్ప, నర్మదా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. మీకు కావాలంటే దీన్ని న్యూస్ ఆర్టికల్ స్టైల్‌లో ఇంకా ఫార్మల్‌గా లేదా సోషల్ మీడియా పోస్టుగా మార్చి కూడా ఇస్తాను.




## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పీఆర్వోగా పనిచేస్తున్న మారబోయిన మధుసూదన్ ఆకస్మిక మృతి



ఖమ్మం: (నగర నిజం బ్యూరో )ఏప్రిల్ 27, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన హఠాన్మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు.జర్నలిస్టుగా పలు ప్రముఖ పత్రికల్లో సేవలందించిన మధుసూదన్, అనంతరం ప్రజా సంబంధాల అధికారిగా కూడా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించి మంచి పేరు సంపాదించారని మంత్రి గుర్తు చేసుకున్నారు.మధుసూదన్ కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## అల్లాపూర్‌లో సర్వే నెంబర్ 18 అంశంపై చర్చ కాంగ్రెస్ స్పందన




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నగర నిజం ప్రతినిధి):అల్లాపూర్లో సర్వే నెంబర్ 18కు సంబంధించిన భూమి అంశం ఇటీవల మరోసారి చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మరియు ప్రజాప్రతినిధుల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విషయంపై స్పందిస్తూ, సర్వే నెంబర్ 18లో ఉన్న సుమారు 4 ఎకరాల 17 గుంటల ప్రభుత్వ భూమి గురించి వివరణ ఇచ్చారు. గత కొన్నేళ్లుగా మదర్సా నిర్మాణం పేరుతో ఈ అంశం ప్రజల ముందుకు వస్తోందని, ఎన్నికల సమయంలో ఇది ముఖ్య అంశంగా ఉపయోగించబడిందని పేర్కొన్నారు. అదే సమయంలో, భూమి వినియోగం, ప్లాట్లుగా మార్పు వంటి అంశాలపై వివిధ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంలో పూర్తి స్థాయి విచారణ జరగాలని కాంగ్రెస్ నేతలు కోరారు. రెవిన్యూ, పోలీస్ లేదా సంబంధిత సంస్థల ద్వారా పరిశీలన జరిగితే తాము సహకరిస్తామని తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమస్యలకు పరిష్కారం కనుగొనాలని, రాజకీయ ఆరోపణల కంటే అభివృద్ధి ముఖ్యమని వారు సూచించారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ అంశంపై అవసరమైతే ఎప్పుడైనా చర్చకు సిద్ధమని కాంగ్రెస్ పార్టీ నేతలు వెల్లడించారు. కూకట్పల్లి అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

## సిగ్నల్ కష్టాలకు చెక్ ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సరికొత్త లక్ష్యం ?

**మారుమూల పల్లెల్లో నెట్‌వర్క్**

**విప్లవానికి నాంది కేంద్ర టెలికాం శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి**

**మూడు జిల్లాల్లో 25 కొత్త బీఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు ప్రతిపాదన**



ఖమ్మం :(నగర నిజం బ్యూరో )ఏప్రిల్ 27,ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో దశాబ్దాలుగా వేధిస్తున్న మొబైల్ నెట్‌వర్క్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఖమ్మం ఎంపీ, కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీ సభ్యులైన రామసహాయం రఘురాం రెడ్డి నడుం బిగించారు. 'డిజిటల్ ఇండియా'లో భాగంగా ప్రతి పల్లెకు హై-స్పీడ్ ఇంటర్నెట్ చేరాలనే లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా 25 కొత్త బీఎస్ఎన్ఎల్ (4+/5+) టవర్లను మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర టెలికాం కార్యదర్శి అమిత్ అగర్వాల్ ను సోమవారం ఢిల్లీ లో కలిసి విన్నవించారు. ఈ మేరకు అవసరమైన ప్రాంతాల పూర్తి వివరాలతో కూడిన నివేదికను కేంద్రానికి అందజేశారు.

**మారుమూల పల్లెల్లో కమ్యూనికేషన్ కరువు**

నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాలు, ఎల్‌డబ్ల్యూఈ (మావోయిస్టు ప్రభావిత) ప్రాంతాలు మరియు సరిహద్దు గ్రామాల్లో సెల్‌ఫోన్ సిగ్నల్స్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ప్రభుత్వ సేవలు పొందే సామాన్యులకు ఈ నెట్‌వర్క్ సమస్య పెద్ద అడ్డంకిగా మారిందని వివరించారు. ఆయా ప్రాంతాల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో ఉంచుకుని, తక్షణమే టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. 25 గ్రామాల్లో కొత్త టవర్ల కోసం ప్రతిపాదననియోజకవర్గ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మంతో పాటు సరిహద్దు జిల్లా అయిన మహబూబాబాద్ ను కలిపుకొని మొత్తం 25 సమస్యాత్మక ప్రాంతాల జాబితాను ఎంపీ అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని కొత్త కన్నాయిగూడెం, కాంట్లం, చెన్నపురం, పాల్వంచ మండలంలోనిమందారికాలపాడు, కారేగట్టు, సారెకల్లు, మొండికట్ట, రెడ్డిగూడెం, ములకలపల్లి మండలంలోని పాత గుండాలపాడు, గండిప్రోలు గ్రామాల్లో టవర్లు అవసరమని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా:ఖమ్మం రూరల్ కస్నా తండా. మధిర నిధానపురం , ముదిగొండ పమ్మి కల్లూరు వెన్నవల్లి , బోనకల్ గోవిందాపురం ఎల్ , ఎన్కూర్ జన్నారం వైరా రెబ్బవరం, చింతకాని నేరడ రఘునాథపాలెం పంగిడి పెనుబల్లి టేకులపల్లి ప్రాంతాలను ప్రతిపాదించారు.
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని మిర్యాలపెంట, కొయ్యగూడెం, తిమ్మాపురం, వెంకటాపురం, జగత్రావుపేట గ్రామాల్లో నెట్‌వర్క్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ ప్రాంతాల్లో 4జీ, 5జీ సేవలు అందుబాటులోకి వస్తే గిరిజన, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బాటలు పడతాయని ఎంపీ రఘురాం రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన టెలికాం కార్యదర్శి... రాష్ట్ర టెలికాం అడిషనల్ డీజీతో మాట్లాడి ఎంపీ సూచించిన 25 టవర్ల ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# బండి రమేష్‌పై విమర్శలు ఖండించిన కాంగ్రెస్ నేతలు






కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నగర నిజం ప్రతినిధి):బండి రమేష్పై స్థాయి లేని వ్యక్తుల ద్వారా విమర్శలు చేయించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మరియు కూకట్పల్లి ఇన్‌చార్జ్ అయిన బండి రమేష్ ఇటీవల నిర్వహించిన పత్రికా సమావేశంలో, గత 10 ఏళ్లుగా కూకట్పల్లి అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఆ అంశంపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధమని ఆయన ప్రకటించారు.అయితే, ఆ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక కొంతమంది స్థాయి లేని వ్యక్తులతో విమర్శలు చేయించడం హాస్యాస్పదమని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. షంషీగూడ, బాలాజీ నగర్, గోపాలనగర్, కెపిహెచ్‌బీ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ లాభాలు పొందుతున్న వ్యక్తులు ఈ ప్రకటనలు చేయడం ఆశ్చర్యకరమని అన్నారు.ఈ ప్రకటనల వెనుక ఎమ్మెల్యే ఉన్నారని తాము భావించడం లేదని, కొంతమంది వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్రమాలు, అక్రమ నిర్మాణాలపై అవసరమైతే లోతైన విచారణకు సిద్ధమని హెచ్చరించారు.వ్యక్తిగత విమర్శలు కాకుండా రాజకీయ పరమైన సద్విమర్శలు మాత్రమే చేయాలని, వ్యక్తిత్వ హననం తగదని కాంగ్రెస్ నేతలు సూచించారు. బండి రమేష్ చేసిన ప్రశ్నలపై తాము కట్టుబడి ఉన్నామని, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని మరోసారి స్పష్టం చేశారు.ఇకపై బండి రమేష్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు.

# జూకల్‌లో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శంషాబాద్ మాజీ ఎంపీపీ ఏనుగు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**వేడుకల్లో పాల్గొన్న రాళ్ల బండి సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ, గులాబీ పార్టీ యువ నేత రాళ్ల బండి ప్రసాద్ గౌడ్**

**పార్టీ నేతలు, కార్యకర్తలకు అభినందనలు తెలిపిన ఏనుగు మురళీధర్ రెడ్డి**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(నగరనిజం ప్రతినిధి)రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని జూకల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గులాబీ పార్టీ సీనియర్ నేత, శంషాబాద్ మాజీ ఎంపీపీ ఏనుగు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ 26వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకల్లో స్థానిక జూకల్ సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ, పార్టీ యువ నేత రాళ్ల బండి ప్రసాద్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోరెడ్డి జంగారెడ్డి, పార్టీ నేతలు కోడూరు శంకరయ్య, సయ్యద్ వాజిద్, కావలి శ్రీనివాస్, చాకలి రఘు,సమ్మెట సాయి, పేరికి శ్రీకాంత్, కోడూరి అశోక్, కల్వకోల్ మల్లేష్, కట్ట భాస్కర్, కోడూరి దర్శన్, కొయ్యాడ శ్రీకాంత్, కొయ్యాడ రాకేష్, మన్నె దీపక్ రెడ్డి, చాకలి సాయి, బండారి నరేందర్, కత్తుల రాఘవేందర్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మేరకు మురళీధర్ రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి గులాబీ శ్రేణులకు అభినందనలు తెలిపారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 26 ఏళ్ల క్రితం పురుడు పోసుకున్న గులాబీ పార్టీ..... నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్టు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం విభజిత రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా గులాబీ దళపతి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని ఏనుగు మురళీధర్ రెడ్డి గుర్తు చేశారు. గడిచిన రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ లో అభివృద్ధి అడుగంటి పోయిందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరోసారి కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని ఏనుగు మురళీధర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తేవడానికి గులాబీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని మురళీధర్ రెడ్డి తోపాటు స్థానిక సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ, పార్టీ యువ నేత రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు.



# మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు ఆహ్వాన పత్రిక అందజేసిన కార్యక్రమం

**దాతర్ పల్లి గ్రామ బిజెపి నాయకులు**



గజ్వేల్ మండలం, ఏప్రిల్,27,(నగర నిజం): వచ్చేనెల 8వ తేదీన దాతర్ పల్లి గ్రామంలో జరిగే శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు రావాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకి ఆహ్వాన పత్రిక అందించిన బిజెపి గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ దాతర్ పల్లి గ్రామ సర్పంచ్ బాసు దివ్య రాజుకుమార్.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బారు నాగలక్ష్మి అరవింద్,ముదిరాజు సంఘ నాయకులు తలారి కరుణాకర్,గ్రామ యువత మహేష్ చారి జూపల్లి భాస్కర్, ప్రసాద్,రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉపాధి కూలీలకు అంబలి అందజేసిన సర్పంచ్ తాళ్ల సునిత ఆంజనేయులు గౌడ్



గజ్వేల్ మండలం, ఏప్రిల్ ,27,(నగరనిజం): జాలిగామ గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను సందర్శించిన సర్పంచ్ తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్.ఈ సందర్భంగా వారికి అంబలి పంపిణీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలం ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమురయ్య, సెక్రటరీ అన్నపూర్ణ, వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మౌర్య అంబేద్కర్ అసోసియేషన్ సంఘం నాయకులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్,27,(నగర నిజం): గజ్వేల్ నియోజకవర్గ బి.ఎస్.పి నాయకుడు అంబేద్కర్ వాది కోడిమల్ల ప్రసాద్ మౌర్య చెల్లి (బాబాయ్ కూతురు) శ్రీజ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మౌర్య అంబేద్కర్ అసోసియేషన్ ప్రజ్ఞాపూర్ గజ్వేల్ అధ్యక్షులు మరియు అసోసియేషన్ సభ్యులు మరియు పి ఎస్ పి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 131వ డివిజన్‌లో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27 (నగర నిజం ప్రతినిధి):కుత్బుల్లాపూర్ పరిధిలోని 131వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్‌లోని పలు కాలనీలలో పార్టీ జెండాలను ఆవిష్కరిస్తూ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక ఉన్న ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. ఎన్నో అవమానాలు, అన్యాయాలకు గురైన తెలంగాణ ప్రజల గుండెల్లో రగిలిన ఆవేదన, ఆత్మగౌరవం నుంచి పుట్టిన పార్టీనే భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అని తెలిపారు. "ఎక్కడ నీ తెలంగాణ?" అని ప్రశ్నించిన వారికి అచంచల సంకల్పంతో సమాధానం చెప్పిన నాయకత్వం వల్లే రాష్ట్రం సాధ్యమైందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వాన్ని వారు కొనియాడారు. ఆయన తన ప్రాణాలను పణంగా పెట్టి ఢిల్లీ స్థాయిలో పోరాటం కొనసాగించి, తెలంగాణ స్వరాన్ని దేశవ్యాప్తంగా వినిపించి రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని, తెలంగాణ ప్రజలకు ఈ పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో తిరిగి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, సతి రెడ్డి, నసీర్, దిలీప్, నగేష్, గంగాధర్, యాదగిరి, నరసింహ రెడ్డి, అజయ్, వెంకట్, రమణ రెడ్డి, సాయి, స్వప్న, మధుకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 17వ వార్డులో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , ఏప్రిల్,27,(నగర నిజం): గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్- ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కళ్యాణ్ కార్ పద్మ భాయ్ నర్సింగ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండా ఎగరేశారు. అనంతరం నాయకులు,కార్యకర్తలు కలిసి స్వీట్లు పంచుకుంటూ అమరవీరుల త్యాగాలతో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ పార్టీ పోషించిన కీలక పాత్రను, పదేళ్ల ప్రభుత్వంలో సాధించిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 26 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,అమరవీరుల త్యాగాలతో సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించినది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. అలాగే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చి కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మామిడి శంకర్, తాళ్ల నాగరాజు,ఐల వేణు, హనుమంత్ రెడ్డి,ఎర్రవాడ బాలకృష్ణ, ఎండీ కరీం, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, ఉప్పల సతీష్, ఐల శ్రీనివాస్, మల్లారెడ్డి నరసింహారెడ్డి,శ్యామల, ప్రవీణ్,శివ ప్రశాంత్,గుంటుకు నర్సింలు మేర వేణు తలకొక్కుల పద్మ సయిాద్ రాజు చంద్రం వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మరాఠీలో సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది - మంత్రి శ్రీధర్ బాబు

**జల్ పల్లి లో మరాఠీ భవన్ ను ప్రారంభించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సంపత్ కుమార్, కే.ఎల్.ఆర్**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(నగరనిజం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో స్థిరపడ్డ మరాఠీల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వ ఏర్పడ్డాక అన్ని వర్గాల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన వివరించారు. రంగారెడ్డి జిల్లా లోని జల్ పల్లి లో నూతనంగా నిర్మించిన మరాఠీ భవన్ ను సోమవారం నాడు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ నేత సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్, పీసీసీ ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ సీనియర్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ తదితర నేతలు మరాఠీ భవన్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరాఠీ ప్రజానీకాన్ని ఉద్దేశించి మాట్లాడిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.... కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ప్రధానంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా స్థిరపడ్డ మరాఠీల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గడిచిన రెండున్నర ఏళ్ల పాలనలో అన్ని వర్గాల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మరాఠీల పాత్ర కూడా ఎంతో ముఖ్యమైనదని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అభిప్రాయపడ్డారు. తెలంగాణలో స్థిరపడ్డ మరాఠీలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వారు భరోసా ఇచ్చారు.

# వట్టిపల్లిలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగదేవపూర్ మండలం , ఏప్రిల్,27,(నగర నిజం): వట్టిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూమ విజయకుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండా ఎగరేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి స్వీట్లు పంచుకుంటూ అమరవీరుల త్యాగాలతో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ పార్టీ పోషించిన కీలక పాత్రను, పదేళ్ల ప్రభుత్వంలో సాధించిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 26 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,అమరవీరుల త్యాగాలతో సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించినది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. అలాగే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చి కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహం వద్ద ప్రారంభమైన హిందూ సమ్మేళనం బైకు ర్యాలీ



రాయికల్ ఏప్రిల్ 27 (నగర నిజం) రాయికల్ పట్టణంలో మంగళవారం నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ సోమవారం సాయంత్రం ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ రాయికల్--కోరుట్ల బైపాస్ రోడ్డు మీదుగా పురవీధుల గుండా భరతమాత విగ్రహం వరకు సాగి, అక్కడి నుంచి తిరిగి శివాజీ విగ్రహం వద్ద ముగిసింది. ర్యాలీలో పాల్గొన్న యువకులు, హిందూ సంఘాల ప్రతినిధులు “జై శ్రీరామ్”, “భారత్ మాతాకీ జై” నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు. మంగళవారం జరగనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# వనపర్తి మునిసిపాలిటీ పరిధిలోని 22వ వార్డు మహిళా సంఘం భవనం ఏర్పాటు కొరకు

**మునిసిపల్ కమిషనర్ కు వినతిపత్రం  అందచేసి 22వ వార్డు కౌన్సిలర్ ఎర్వ అరుణ -మెకానిక్ శ్రీను**



వనపర్తి, జిల్లా నగర నిజం ఏప్రిల్, 27 : వనపర్తి మున్సిపాలిటీలోని 22వ వార్డు లో గల మహిళా సంఘం మహిళలు గత కొంతకాలం నుండి మహిళా సంఘం బిల్డింగ్ కావాలని ప్రస్తుత కౌన్సిలర్ అరుణ -మెకానిక్ శీను ను ఆశ్రయించగా ఈ యొక్క సమస్యను వెంటనే కౌన్సిలర్ అరుణ మెకానిక్ శీను సోమవారం నాడు మున్సిపల్ కమిషనర్ను మర్యాద పూర్వకంగా కలిసి వార్డులో మహిళా సంఘం కొరకు బాల భవన్ పాత బిల్డింగ్ను వినియోగంలోకి తీసుకరావాలని వినతి పత్రం అందజేయడం జరిగింది ఇట్టి విషయంపై కమిషనర్ సానుకూలంగా స్పందించి వీళ్లను త్వరగా ఈ యొక్క బిల్డింగును వినియోగంలో తెచ్చే విధంగా చర్యలు , చేపడతామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది.

## శ్రీ శ్రీ శ్రీ సద్గురు పోట్లీ మహారాజ్ దేవాలయ అభివృద్ధి పనులను దేవాలయ చైర్మన్, కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించిన...ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 27 : వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ సద్గురు పోట్లీ మహారాజ్ దేవాలయ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దేవాలయ చైర్మన్, కమిటీ సభ్యులు, పట్టణ ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అన్నారు. దేవాలయ ఆవరణంలో అభివృద్ధి ద్వారా భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. అలాగే, నూతనంగా నిర్మించ తలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పట్టణ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి పనిలో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, దేవాలయ చైర్మన్ ప్రసాద్ గౌడ్, కమిటీ సభ్యులు శ్రీనివాస్, రాజ్ కుమార్, నవీన్ కుమార్, రామలింగం, జగన్నాథ్, అధికారులు నరేందర్, కౌన్సిలర్ లు, నాయకులు తదితరులు ఉన్నారు.

# వనపర్తి నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ పాత్ర ఎంతో ముఖ్యం డిఎస్పీ: జి గిరిబాబు



వనపర్తి, జిల్లా నగర నిజం ఏప్రిల్ 27: వనపర్తి నూతన డీఎస్పీగా జి. గిరిబాబు అధికారికంగా సోమవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల జిల్లా పోలీసు శిక్షణ కళాశాలలో డీఎస్పీగా విధులు నిర్వహించిన గిరిబాబు , బదిలీపై వనపర్తి డీఎస్పీగా నియమితులయ్యారు. ఇప్పటివరకు వనపర్తి డీఎస్పీగా సేవలందించిన వెంకటేశ్వరరావు హైదరాబాద్ డిజిపి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగానూతన డిఎస్పీ మాట్లాడుతూ..వనపర్తి సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడడం తన ముఖ్య బాధ్యతగా భావిస్తున్నట్లు నూతన డీఎస్పీ జి గిరిబాబు తెలిపారు. నేరాల నియంత్రణలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతూ పోలీసింగ్” విధానాన్ని మరింత బలోపేతం చేస్తామని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే పోలీసింగ్ అందిస్తామని తెలిపారు. పోలీసుశాఖ ప్రజల రక్షణ కోసం నిబద్ధతతో పనిచేసే సేవా సంస్థ. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం నా ప్రాధాన్యత. నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటూనే, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే విధంగా పనిచేస్తాం. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పోలీసు అధికారులందరు ప్రజలతో కలిసి పనిచేయాలని అన్నారు.

# లింగరెడ్డిపేట్ లో బి.ఆర్.ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మెదక్ బ్యూరో :నగర నిజం: తూప్రాన్.భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మనోహరబాద్ మండలం లింగారెడ్డి పేట్ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గుర్రాల అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం పుట్టిన జెండా పోరాడి సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో నిలిపిన జెండా తెలంగాణ ఆత్మగౌరవ జెండా గులాబీ జెండా అని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ కృషి మరపురానిని, ఎందరో అమరుల త్యాగ ఫలితమే మనమందరం సంతోషంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుర్రాల అనిల్ రెడ్డి, బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు శివగొని శ్రీనివాస్ గౌడ్, ఆకుల శ్రీనివాస్, వార్డు మెంబర్ బామని ప్రవీణ్ యాదవ్, మాజీ వార్డు మెంబర్లు నర్ర రాజు, మన్నే శ్రీనివాస్, వావిలాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# తాండూరులో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**కాబోయే ముఖ్యమంత్రి కేసీఆరే**

**రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..!!**

**మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ**



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 27 :తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ భారత్ రాష్ట్ర సమితి ప్రభంజనం మొదలవుతుందని, వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాండూరులోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గులాబీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం సక్రమంగా అమలు అమలు చేయలేదని బి ఆర్ ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి గారు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్, సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కోట్రికే విజయలక్ష్మి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు, మాజీ ఫ్లోర్ లీడర్ శోభారాణి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు నవీన, సుప్రియ, నాగలక్ష్మి, జావేద్, యోగానంద్, సురేష్ నాయక్, నాయకులు ఇర్ఫాన్, బషారత్ అలీ, సలీం, సంతోష్ గౌడ్, రుద్రు పాటిల్, ఇంతియాజ్, భీమ్ సింగ్, అనంత రెడ్డి, బిఆర్ఎస్వి నాయకులు దత్తాత్రేయ, ఇబ్రహీం, వినోద్, సోహెబ్, బాంబినో, కోట్రికే శ్రీకాంత్, ఫైసల్ ఖాన్, అస్ఫక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబానికి అండగా నిలిచే ఇందిరమ్మ రాజ్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజాపాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఇంటికే పథకాలు**

**ఎమ్మెల్యే తూడి మెఘ రెడ్డి**





వనపర్తి జిల్లా :నగర నిజం ఏప్రిల్ 27 వనపర్తి మండలం తూర్పు తాండ గ్రామానికి సోమవారం నాడు చెందిన లబ్ధిదారులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిగృహప్రవేశానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్నామని అయినా తమ ఆర్థిక స్తోమత సరిగా లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు చల్లగా ఉండాలని ఆయా కుటుంబ సభ్యులు వారి మనోభావాలను వ్యక్తం చేశారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎల్లప్పుడు నిరుపేదల గురించి ఆలోచించే వ్యక్తి అని ఆయన సహకారంతోనే ఇంటి నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకున్నామని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ రామపురం (రసూల్పూర్ ) శ్రీ హనుమాన్ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి పాటు పడుతా..!!తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 27:: శ్రీరామపురం (రసూల్పూర్) శ్రీ హనుమాన్ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు పాటు పడుతానని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణానికి సమీపాన గల శ్రీరామాపురం (రసూల్పూర్) శ్రీ హనుమాన్ మందిర్ నూతన చైర్మన్ రాధాకృష్ణ బూబ్, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ హనుమాన్ దేవాలయ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఆలయంలో మౌలిక సదుపాయాలు, తదితర సమస్యలని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్, యాలాల మండల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భీమయ్య, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ధర్మకర్తలుగా మహేష్ సరడా, దినేష్ పర్తని, మొగులం పల్లి నర్సిములు, దప్పు పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు,బాలింతల్లో పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**





వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 27 కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నాడు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, డీఎస్పీ బాలాజీ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన, మరికొందరు చిన్నారులకు అక్షరాభ్యాస, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, నవజాత శిశువులకు పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని అధిగమించడమే పోషన్ పక్వాడ కార్యక్రమాల లక్ష్యమని తెలిపారు. ప్రతి ఏటా ప్రభుత్వం ఏప్రిల్ నెలలో పోషన్ పక్వాడ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం పైన అవగాహన కలిగి ఉండాలని, పోషకాహారం ద్వారానే ఆరోగ్యాన్ని సంరక్షించుకోగలమని తెలిపారు. ఈ సందర్భంగా పోషణ్ పక్వాడ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి అందరి చేత పోషకాహారం పై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్ ను అధికారులు తిలకించారు. బాలామృతం తో చేసిన సున్నుండలు, పోషకాహార వంటకాలను చిన్నారులకు తినిపించారు. కార్యక్రమంలో జడ్పి సీఈవో యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 27 వనపర్తి టౌన్ రాజనగరం 12 వార్డు మరియు గోపాల్పేట మండల కేంద్రంలో మరియు తాడిపత్రి, పోల్క్ పహాడ్ గ్రామాలలో, రేవల్లి మండల కేంద్రంలో మహిళా సమైక్య, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను సోమవారం నాడు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, కేంద్రం వద్ద రైతులు సేద తీరేందుకు నీడ, నీరు ఏర్పాటు చేయాలన్నారు తేమ శాతం వచ్చిన వెంటనే వడ్లను కొనుగోలు చేయాలంటూ నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో సర్పంచులు, అధికారులు మహిళా సమైక్య సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజెపి నేత శ్రీ ప్రగతి గౌడ్



ఎల్బీనగర్, ఏప్రిల్ 27 (నగర నిజం): బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు "ఎన్. రామ్‌చందర్ రావుకు" "మేడ్చల్ జిల్లా బీజేపీ కార్యదర్శి శ్రీ ప్రగతి గౌడ్" హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రామ్‌చందర్ రావు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన సేవలు పార్టీకి ఎంతో ప్రేరణగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆయన నాయకత్వంలో బీజేపీ తెలంగాణలో మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవ చేసి విజయాలు సాధించాలని శ్రీ ప్రగతి గౌడ్ కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం
28 మంగళవారం,ఏప్రిల్,2026

# కార్మిక పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ**

**37,360 మంది కార్మికులకు ప్రయోజనం.**

**2021 ఏప్రిల్ ఒకటి నుంచి అమలు, రిటైర్ అయిన కార్మికులకు కూడా ప్రయోజనం.**

**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన తాండూరు డిపో రిటైర్డ్ ఆర్టిసి కార్మికులు.**

**డిసిసి అధికార ప్రతినిధి న్యాయవాది గోపాల్**




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 27:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ ప్రకటించినందున అభినందనలు తెలుపుతూ తాండూరు డిపో ఆర్టీసీ రిటైర్ కార్మికులు మరియు కార్మికులు అభినంద నలు తెలిపారు. డిసిసి ప్రచార కార్యదర్శి, సంఘం అధ్యక్షులు న్యాయవాది గోపాల్ మాట్లాడుతూ వేతన సవరణ ద్వారా కండక్టర్లకు 4000 నుంచి 15000 వరకు డ్రైవర్లకు 4000 నుంచి 17వేల రూపాయల వరకు వేతనాలు పెరిగే అవకాశం ఉన్నాయన్నారు. మొత్తంగా 2 400 కోట్లు ప్రభుత్వానికి ఆర్థిక భారం పడుతున్నప్పటికీ కూడా అమలు చేయడానికి ముఖ్యమంత్రి ముందుకు వచ్చారు. బి ఆర్ ఎస్ హయాంలో ఆర్టీసీ పూర్తిగా నిర్లక్ష్యానికి గురై నష్టాలు పెరిగాయని ప్రస్తుత పరిస్థితికి కేసిఆర్ విధానాలే కారణమని తెలిపారు. కెసిఆర్ హయాంలో కార్మికులు సమ్మె చేస్తే వారిని పూర్తిగా అనిచివేసి 33 మంది కార్మికుల మరణానికి కారణమైందని గుర్తు చేశారు. టిఆర్ఎస్ నాయకులకు ఆర్టీసీ కార్మికుల సమస్యలు మాట్లాడే అర్హత హక్కు లేదన్నారు. రేవంత్ రెడ్డి హయామంలో గత మూడు సంవత్సరాల నుండి ఆర్టిసి సమగ్రంగా అభివృద్ధి చెందుతూ ఉద్యోగ అవకాశాలు వారి సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చిందని తెలిపారు. గత పది సంవత్సరాల నుండి కెసిఆర్ కేవలం 12 మంది జూనియర్ అసిస్టెంట్లను మాత్రమే నియమించగా ప్రస్తుత ప్రభుత్వం ?4,538 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. తార్నాక ఆర్టీసీ హాస్పిటల్ నాడు ప్రాథమిక సేవలే అందుబాటులో ఉంటే ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. కెసిఆర్ హయాంలో తొలగించిన ఉద్యోగులను ఒక్కరిని కూడా వీధిలోకి తీసుకోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత 244 మంది ఉద్యోగులను విధులలోకి తీసుకున్నారన్నారు. టిఆర్ఎస్ నాయకులు తాండూర్ కి అక్కరకి రాని నాయకులని ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఒక ఆదర్శవంతమైన రాజకీయాలు చేస్తూ తాండూరు అభివృద్ధితో ముందుకు సాగుతున్నారు అని తెలిపారు. వేతన సవరణ ప్రకటించినందుకు కార్మిక సంఘం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అబ్దుల్ జబ్బర్ తుకారాం అనంతయ్య మొదలగు ఆర్టిసి కార్మికులు పాల్గొన్నారు.

# క్రీడలపై యువత దృష్టి సారించాలి - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ మైదానంలో జీహెచ్ఎంసీ శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్**

**ముఖ్యఅతిథిగా హాజరై స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(నగరనిజం ప్రతినిధి) : యువకులు విద్యతోపాటు క్రీడల్లో ఆసక్తి కనబరచాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోదపడతాయి అన్న ఆయన.... క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని యువతకు దిశా నిర్దేశం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానం వేదికగా శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని చెప్పారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జీహెచ్ఎంసీ అధికారులను అభినందించారు. యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. శంషాబాద్ జోన్ పరిధిలోని క్రీడాకారులకు మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ ను నిర్వహించడం జరుగుతోందని ప్రకాష్ గౌడ్ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను జోనల్ కమీషనర్ చంద్రకళ పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ, డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్, మహమ్మద్ జహంగీర్ ఖాన్,సంజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# హయత్ నగర్‌లో ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చెన్నగౌని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో**

**"బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు తుమల్లపల్లి శోభారెడ్డి"**




ఎల్బీనగర్, ఏప్రిల్ 27 (నగర నిజం) బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్ డివిజన్‌లోని ఇన్ఫర్మేషన్ కాలనీ క్రాస్‌రోడ్డు వద్ద చెన్నగౌని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు తుమల్లపల్లి శోభారెడ్డి" పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ముందంజలో నిలిచిందన్నారు. పార్టీ స్థాపన నుంచి ప్రజా సేవే లక్ష్యంగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఈటెల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు



ఎల్బీనగర్, ఏప్రిల్ 27 (నగర నిజం) భారతీయ జనతా పార్టీ అగ్రనేత, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ను ఆయన నివాసంలో బీజేపీ సీనియర్ నాయకులు కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, సుర్వి రాజుగౌడ్ (జి.ఎస్.ఐ డివిజన్) మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కట్టుబడి కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు.

# ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాం - శుభాకాంక్షలు తెలిపిన పుష్ప నీలా గౌడ్



ఎల్బీనగర్, ఏప్రిల్ 27 (నగర నిజం) టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా టీజేఎస్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్తూరి పుష్ప నీలా గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కోదండరాం నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కోదండరాం కి అభినందనలు తెలిపారు.

# ప్రజావాణిలో 65 ఫిర్యాదులు తక్షణ పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు



రంగారెడ్డి, ఏప్రిల్ 27 (నగర నిజం) సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 21, ఇతర శాఖలకు సంబంధించిన 44, మొత్తం 65 దరఖాస్తులు అందాయి. అనంతరం జనాభా గణన--2027 కార్యక్రమం నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వీయ గణనలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వీయ గణన కోసం ఆన్‌లైన్ పోర్టల్‌ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరిగే గణనలో సర్వే సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడి వివరాలను అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సెన్సస్ ఇంచార్జి అధికారి శిరీష పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి (రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్), జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ కొరతపై అపోహలు వద్దు

## అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సూచనలు



రంగారెడ్డి, ఏప్రిల్ 27 (నగర నిజం): జిల్లాలో పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదని ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సేల్స్ ఆఫీసర్లకు సూచించారు. సోమవారం జిల్లాలో కొన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన కొరత ఉన్నట్లు వచ్చిన సమాచారం నేపథ్యంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి జిల్లా ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆయిల్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, పెట్రోల్ బంక్ డీలర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొద్దిమంది వినియోగదారులకు అధిక మొత్తంలో ఇంధనం విక్రయించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా సాధారణ అవసరాల మేరకే కొనుగోలు చేయాలని, అనవసరంగా నిల్వ చేసుకోవడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని, ఆయిల్ కంపెనీలు సరఫరా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. ఆయిల్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజలు భయాందోళనలకు గురై అధికంగా కొనుగోలు చేయడం వల్లే తాత్కాలిక కొరత ఏర్పడిందని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు కూడా సరఫరా పెంచితే సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని అభిప్రాయపడ్డారు.

# దుప్పల్లి-రాఘవపురం రోడ్డు దుస్థితి... ప్రజల ఆగ్రహం





**"ఇంకెంత కాలం ఈ గుంతల రోడ్డు బాధలు భరించాలి?"**

వలిగొండ, ఏప్రిల్ 27:( నగర నిజం ) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దుప్పల్లి నుండి రాఘవపురం వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలతో నిండిపోవడంతో అధ్వాన్నంగా మారింది. ఈ రోడ్డు మీద నిత్యం ప్రయాణించే గ్రామస్థులు, రైతులు, స్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. చిన్న వర్షం పడితే గుంతలు నీటితో నిండిపోవడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ రహదారిపై పలుమార్లు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సమస్యను పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు వెంటనే స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ కూడా ఈ సమస్యపై స్పందిస్తూ ప్రజల కష్టాలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్థులు హెచ్చరిస్తూ, త్వరగా రోడ్డు మరమ్మతులు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:దుప్పల్లి గ్రామ నాయకులు మద్దెల సాయి బాబు, బోమ్మగోని మారయ్య, మద్దెల ఉప్పలయ్య, చీరబోయిన శ్రీనివాస్, మద్దెల హరిష్, శ్రీ బాలగోని నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కామరాతి బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కురుమ నాయకులు



ఎల్బీనగర్, ఏప్రిల్ 27 (నగర నిజం) కురుమ సంఘం ఆధ్వర్యంలో చెంగిచెర్ల జీహెచ్ఎంసీ పరిధిలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ కామరాతి బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో "కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ" పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అలాగే "కేవైసీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగంటి వెంకటేష్ కురుమ," ఉపాధ్యక్షులు కొత్తూరు చంద్రమౌళి కురుమ, కోశాధికారి రావుల ఐలయ్య కురుమ పాల్గొన్నారు. అదేవిధంగా కేవైసీఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు కాల్నే మల్లేశం కురుమ, ఉపాధ్యక్షులు బండారి శ్రీశైలం కురుమ, కడగంచి మల్లేశం కురుమ, కుండె మహేష్ కురుమతో పాటు కుల బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కృపతో అందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు.

# శంషాబాద్ వద్ద బైక్ చోరీ కేసును చేదించిన ట్రాఫిక్ పోలీసులు

**చోరీకి గురైన బైకు స్వాధీనం**

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్ బావార్చి హోటల్ వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు**







రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(నగరనిజం ప్రతినిధి) : ట్రాఫిక్ నియంత్రణ కోసం శంషాబాద్ వద్ద ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో బైక్ చోరీ ఉదంతం వెలుగు చూసింది. అనుమానాస్పదంగా కనిపించిన బైకును స్వాధీనం చేసుకొని విచారించగా చోరీ తతంగం వెలుగు చూసింది. కలకలం రేపిన ఈ ఘటన గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ లో సోమవారం నాడు వెలుగు చేసింది. శంషాబాద్ ఆర్.జి.ఐ. ఏ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ కథనం ప్రకారం బైక్ చోరీ ఉదంతానికి సంబంధించిన వివరాలు.... పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. ట్రాఫిక్ నేరాల ఉల్లంఘనకు అడ్డుకట్ట వేయడానికి గాను శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం ఆదేశాల మేరకు ఆర్జీఐఏ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం శంషాబాద్ లోని ఎయిర్ పోర్ట్ బావర్చి హోటల్ వద్ద ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవర్ నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్పై వెళ్తున్న ఓ యువకుడిని ఆపి ప్రశ్నించగా బైకు చోరీ తతంగం వెలుగు చూసింది. ఈ మేరకు అనుమానాస్పదంగా కనిపించిన బైకు ఏపీ 10,ఏసీ 8222 ను ఆపి పరిశీలించగా ఆ ద్విచక్ర వాహనం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2020 లో చోరీకి గురైన బైకుగా నిర్ధారించారు. ఈ మేరకు బైకును స్వాధీనం చేసుకున్న ట్రాఫిక్ పోలీసులు.... కేసు తదుపరి విచారణ నిమిత్తం ఆర్ జి ఐ ఏ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు ఆర్.జి.ఐ.ఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ బ్యూరో : నగర నిజం మెదక్ 27 ఏప్రిల్ 2026సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ప్రజలు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, పరిష్కారంలో జాప్యం వహించొద్దని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతగా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి 80 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

**అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది**

**విమానాశ్రయాన్ని జల్లెడ పట్టిన సీఐఎస్ఎఫ్ అధికారులు**

**శంషాబాద్ విమానాశ్రయానికి వరుసగా బాంబు బెదిరింపులు రావడం వారంలో ఇది రెండవసారి**








రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(నగరనిజం ప్రతినిధి) శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోసారి ఓ గుర్తుతెలియని ఆగంతకుడు బాంబు బెదిరింపు మెయిల్ సందేశం పంపడం సంచలనం సృష్టించింది. శంషాబాద్ విమానాశ్రయానికి ఆకతాయిలు వరుసగా బాంబు బెదిరింపులు చేయడం వారంలో ఇది రెండవసారి కావడంతో పోలీసులు ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. కలకలం రేపిన ఈ ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో సోమవారం నాడు చోటుచేసుకుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.... గుర్తుతెలియని ఓ ఆగంతకుడు సోమవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో బాంబు అమర్చినట్లు విమానాశ్రయం అధికారులకు బాంబు బెదిరింపు మెయిల్ సందేశం పంపాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది.... బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో విమానాశ్రయాన్ని జల్లెడ పట్టారు. విమానాశ్రయంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది.... విమానాశ్రయం ప్రాంగణంలో పార్కింగ్ చేసి ఉన్న ప్రతి వాహనాన్ని తనిఖీ క్షుణ్ణంగా చేశారు. మరోవైపు బాంబు బెదిరింపు సందేశం నేపథ్యంలో ప్రయాణికులను అప్రమత్తం చేసిన భద్రతా సిబ్బంది... అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పద వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రయాణికులను హెచ్చరించారు. ప్రయాణికులు భయాందోళనకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. అయితే శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు సందేశాలు రావడం వారంలో వరుసగా ఇది రెండవ ఘటన. దీంతో పోలీసులు ఈ ఘటనను చాలెంజ్ గా తీసుకున్నారు. మెయిల్ సందేశం పంపిన ఆగంతకుడు ఎవరు అనే విషయంలో శంషాబాద్ విమానాశ్రయం పోలీసులు లోతుగా దర్యాప్తు సాగిస్తున్నారు. బాంబు బెదిరింపు మెయిల్ సందేశం ఫేక్ గా నిర్ధారించిన పోలీసులు.... సందేశం పంపిన నిందితుడి కోసం ఆరా తీస్తున్నారు.

# మైండ్ మజిల్ కనెక్షన్ ఫిట్‌నెస్ స్టూడియో జిమ్ ఘనంగా ప్రారంభం

**మీర్ పేట్‌లో అతిపెద్ద ఆవరణంలో జిమ్ ఏర్పాటు**

**మహిళలకు, పురుషులకు ప్రత్యేకత ఏసీ సౌకర్యం**

**అనుభవజ్ఞులైన ట్రైనర్స్ తో శిక్షణ ఇవ్వడం**




మీర్ పేట్, 27 ఏప్రిల్ 2026 (నగర నిజం) : మీర్ పేట్‌లోని శ్రీ చైతన్య, నాగార్జున పాఠశాలల ఎదురుగా జియో మార్ట్ భవనం పై 2వ అంతస్తులో నూతనంగా ఏర్పాటు చేసిన మైండ్ మజిల్ కనెక్షన్ ఫిట్‌నెస్ జిమ్ స్టూడియోను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తీగల సుభాష్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో వ్యాయామానికి కీలక పాత్ర ఉందని, ప్రస్తుత కాలంలో యువతతో పాటు అన్ని వయస్సుల వారు ఫిట్‌నెస్‌పై దృష్టి సారించడం అవసరమని తెలిపారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా వ్యాయామం ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. ఇలాంటి ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఫిట్‌నెస్ కేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.నిర్వాహకులు నాగేష్, రవి, నరేందర్, నారాయణ మాట్లాడుతూ... ఈ స్టూడియోలో శక్తి వ్యాయామం, వ్యక్తిగత శిక్షణ, సమూహ శిక్షణ, శరీర దృఢత్వ వ్యాయామాలు, బరువు తగ్గింపు మార్పు కార్యక్రమాలు, ప్రత్యేక ఫిట్‌నెస్ పద్ధతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరి అవసరానికి అనుగుణంగా శిక్షణ పొందిన ట్రైనర్స్ తో ప్రత్యేక శిక్షణ ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. ఏ.సి. సదుపాయం కల్పించబడిన ఈ కేంద్రంలో మహిళలు, పురుషులు సౌకర్యవంతంగా వినియోగించుకునే విధంగా విశాలమైన స్థలం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన శిక్షకులతో ఆధునిక పరికరాలను అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. మీర్ పేట్ ప్రాంతంలోనే అతి పెద్ద వ్యాయామశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, ఆదివారం ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆరోగ్యంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. **మరిన్ని వివరాల కోసం 9100085090 నంబరును సంప్రదించాలని కోరారు.**



# బీఆర్ఎస్ పార్టీ స్థాపన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



సికింద్రాబాద్, 27 ఏప్రిల్ (నగర నిజం) : సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని నార్త్ లాలాగూడ అడ్డగుట్ట డివిజన్‌లో ఇంద్ర నగర్ సి అండ్ డి కాలనీ క్రాస్ రోడ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ స్థాపన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర సాధనలో పార్టీ పాత్రపై విస్తృతంగా చర్చించారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు జరిగిన దీర్ఘకాల పోరాటంలో పార్టీ కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర అభివృద్ధి దిశగా పలు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. పేద ప్రజలు, రైతులు, మహిళలు, యువత కోసం చేపట్టిన కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడ్డాయని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి, లింగాని శ్రీనివాస్, నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, అమర్ బన్సోడ్, గీత దయాకర్, బండ నర్సింగ్, గోనె శ్రీనివాస్, తల్వార్ మహేందర్, శేఖర్, వెంకటేష్, తాండ్ర రమేష్, లక్ష్మీనారాయణ, ఇమ్తియాజ్, నర్సమ్మ, కళావతి, రాజిత, లక్ష్మి, కట్ల లక్ష్మి, సుగంధ, జంకి రామ్ పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. అనంతరం స్థానిక ప్రజలకు మిఠాయిల పంపిణీ నిర్వహించారు. ఈ వేడుకలు ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. చివరగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజలకు మరింత చేరువగా ఉంటామని తెలిపారు.



# హయత్‌నగర్‌లో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరణ - పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు**




ఎల్బీనగర్, ఏప్రిల్ 27 (నగర నిజం): బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్ డివిజన్‌లో ఇన్ఫర్మేషన్ కాలనీ ఐరోడ్ వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. “చెన్నగౌని శ్రీధర్ గౌడ్” ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో “డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్” ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ నినాదాలతో ఉత్సాహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ, 2001లో స్థాపించబడిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ సాధన లక్ష్యంతో ఏర్పడి అనేక పోరాటాల ద్వారా రాష్ట్రాన్ని సాధించిందన్నారు. రెండు పర్యాయాలు అధికారంలో కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి విశేషంగా కృషి చేసిన పార్టీ బిఆర్ఎస్ అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పార్టీనే ఆశిస్తున్నారని, రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్, స్కైలాబ్, కోట రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,గొరిగే ప్రదీప్, శోభా రెడ్డి, అర్చన రెడ్డి, నాగేష్, భాస్కర్ గుప్తా, శోభన్, రాజారాం, సాయి, చంటి, ప్రవీణ్, రాజు నాయక్, దేవ్ రామ్ నాయక్, ప్రకాష్, సుమన్, రవి, మనోజ్ ముదిరాజ్, , మధు ముదిరాజు, సందీప్ ముదిరాజ్, పవన్, రఫిక్, శ్యామ్, బాలగోని శ్రీనివాస్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

